ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.04.06.2026 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు గుజరాత్, డామన్‌లలో పర్యటిస్తారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు షిల్లాంగ్‌లో జరిగే ఈశాన్య కౌన్సిల్ 73వ ప్లీనరీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

3. కాంగోలో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO హెచ్చరించింది.

4. కేరళ, మాహే ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

-----------------------------------

**PM - GUJARAT AND DAMAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు గుజరాత్, డామన్‌లలో పర్యటిస్తారు. సూరత్‌లో రోడ్డు, విద్యుత్, పారిశ్రామిక రంగాలకు సంబంధించి 18 వేల 800 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. సూరత్‌లో 200 పడకల ESIC ఆసుపత్రిని కూడా మోదీ ప్రారంభిస్తారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థల ఆధునీకరణ, అత్యాధునిక వ్యర్థాల శుద్ధి సహా గుజరాత్ ప్రభుత్వానికి చెందిన పలు ముఖ్యమైన కార్యక్రమాలను కూడా ప్రధానమంత్రి ప్రారంభిస్తారు.

సాయంత్రం మోదీ డామన్‌కు చేరుకుని, అక్కడ సుమారు 2 వేల 970 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఆరోగ్య సంరక్షణ, పౌర విమానయానం, పర్యాటకం, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, ప్రజా సంక్షేమం వంటి ప్రాజెక్టులు ఉన్నాయి.

**NSD**

------------------------

**AMIT SHAH**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు మేఘాలయలోని షిల్లాంగ్‌లో జరిగే ఈశాన్య కౌన్సిల్ 73వ ప్లీనరీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించిన కీలక రంగాల కోసం ఏర్పాటు చేసిన 'ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్' సాధించిన పురోగతిపై ఈ సమావేశంలో చర్చించి, నిర్ణయాలు తీసుకోనున్నట్లు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సమావేశంలో పర్యాటకం, వ్యవసాయం, ఉద్యానవన రంగం, పెట్టుబడుల ప్రోత్సాహం, పాలు, గుడ్లు, చేపలు, మాంసం ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, క్రీడల ప్రోత్సాహం, ఆర్థిక కారిడార్ అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, అలాగే చేనేత, హస్తకళల రంగాలపై చర్చిస్తారు.

**NSD**

------------------------

**AMIT SHAH - TRIPURA VISIT**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుండి రెండు రోజుల పాటు త్రిపురలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా పుష్పబంత ప్యాలెస్ హోటల్ శంకుస్థాపనలో పాల్గొంటారు. అలాగే లంకమురా వద్ద ఉన్న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF) సరిహద్దు చౌకీని సందర్శిస్తారు. రాష్ట్ర, కేంద్ర భద్రతాధికారులతో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తారు. అమిత్ షా

పర్యటనను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక ఉన్నత స్థాయి పరిపాలనా, భద్రతా సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

**NSD**

------------------------

**PM - VENEZUELA PREZ TALKS**

న్యూఢిల్లీలో ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వెనిజులా తాత్కాలిక అధ్యక్షులు డెల్సీ రోడ్రిగ్స్ తో చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చల్లో భారత్-వెనిజులా సంబంధాల సమగ్ర స్వరూపంతో పాటు ఇంధన భద్రత, వర్తకం-పెట్టుబడులు, ఫార్మాస్యూటికల్స్, ఆరోగ్య సంరక్షణ, రవాణా, పునరుత్పాదక ఇంధన రంగాలలో మరింత సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలపై దృష్టి సారిస్తారు. ఐదు రోజుల భారత పర్యటన నిమిత్తం రోడ్రిగ్స్ నిన్న న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆమెతో పాటు విదేశీ వ్యవహారాలు, ఆర్థిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, సమాచార-ప్రసారాలు, రవాణా శాఖ మంత్రులతో కూడిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం కూడా వచ్చింది. రోడ్రిగ్స్ గతంలో విదేశాంగ మంత్రి హోదాలో 2015లో, అలాగే ఉపాధ్యక్షురాలి హోదాలో 2019, 2023, 2024, 2025లలో భారత్ ను సందర్శించారు.

భారతదేశ సాంకేతిక, పారిశ్రామిక సామర్థ్యాలను అవగాహన చేసుకోవడానికి, భాగస్వామ్య అవకాశాలను అన్వేషించడానికి వెనిజులా ప్రతినిధి బృందం ఇంధన, ఫార్మాస్యూటికల్స్,, ఆటో రంగాలకు సంబంధించిన పలు ప్రాంతాలను సందర్శిస్తుంది. ఇంధన, పెట్టుబడుల రంగాలలో వెనిజులాకు భారత్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా ఉంటూ వస్తోంది. ఇంధన రంగంలో భారతీయ పీఎస్‌యూలు వెనిజులాలో భారీగా పెట్టుబడులు పెట్టాయి, అలాగే అక్కడ తమ ఉనికిని మరింత విస్తరించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి.

**NSD**

------------------------

**WHO - EBOLA**

కాంగోలో ఎబోలా వైరస్ వేగంగా వ్యాప్తిస్తోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO హెచ్చరించింది. జెనీవాలో జరిగిన విలేకరుల సమావేశంలో WHO డైరెక్టర్ జనరల్ - టెడ్రోస్ అధనామ్ మాట్లాడుతూ.. ఈ వైరస్ ఇప్పటికే చాలా వేగంగా విస్తరించిందని, ఆరోగ్య అధికారులు దానిని అదుపు చేయడానికి గట్టిగా ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవలే ఈ వ్యాధి వ్యాప్తి ప్రధాన కేంద్రంగా ఉన్న ఇతూరి ప్రాంతాన్ని WHO చీఫ్ సందర్శించారు. ఈ వ్యాధిని అదుపు చేయడానికి మరింత వేగంగా చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వైరస్ ప్రస్తుతం కాంగోలోని ఉత్తర, దక్షిణ కివు ప్రాంతాలకు, అలాగే పొరుగు దేశమైన ఉగాండాకు కూడా వ్యాపించింది. మే నెల మధ్యలో ఈ వ్యాధి వ్యాప్తి ప్రారంభమైనప్పటి నుండి, కాంగోలో ఇప్పటివరకు 344 ఎబోలా కేసులు నమోదు కాగా 60 మంది మరణించారు.

**NSD**

------------------------

**WB-VAISHNAW VISIT**

పశ్చిమ బెంగాల్‌లో నిలిచిపోయిన వివిధ రైల్వే ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయడానికి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం కోల్‌కతాలో పర్యటిస్తారు. నబన్నలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సువేందు అధికారీతో రైల్వే మంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహిస్తారని తూర్పు రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శిబాజీ మాఝీ తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చలు జరుగుతాయని, ఇది రైల్వే అభివృద్ధి విషయంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని మాఝీ పేర్కొన్నారు. రైల్వే పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఇతర రైల్వే అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

------------------------

**JAISHANKAR-LAO PDR FM**

న్యూఢిల్లీలో నిన్న జరిగిన '10వ భారత్-లావో పీడీఆర్ జాయింట్ కమిషన్ సమావేశానికి' విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, లావో పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఉప ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి థాంగ్సవాన్ తో కలిసి సహ-అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఇరుపక్షాలు వాణిజ్యం-పెట్టుబడులు, ఆరోగ్యం, ఇంధనం, డిజిటల్, కనెక్టివిటీ, అభివృద్ధి భాగస్వామ్యం, సామర్థ్య పెంపుదల సంస్కృతితో సహా వివిధ రంగాలపై సుదీర్ఘ చర్చలు జరిపాయి. అలాగే భారత్-ఆసియాన్ సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంతో పాటు ప్రాంతీయ పరిణామాల గురించి కూడా వారు చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్, లావో పీడీఆర్ మధ్య అత్యంత సన్నిహితమైన నాగరికత, సాంస్కృతిక, ప్రజా సంబంధాలు ఇరు దేశాల మధ్య చారిత్రక కాలం నాటివని ఆయన గుర్తుచేశారు.

**BYTE : JAISHANKAR**

**NSD**

-------------------------

**IMD-WEATHER**

కేరళ, మాహే ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ **ఆరెంజ్ అలర్ట్** జారీ చేసింది. అండమాన్ నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, కర్ణాటక, కొంకణ్, గోవా, లక్షద్వీప్, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, ఉత్తరాఖండ్ ప్రాంతాలలో కూడా ఈరోజు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తూర్పు రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, రాజస్థాన్, **తెలంగాణ**, విదర్భ ప్రాంతాలలో ఈరోజు బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఒడిశా ప్రాంతాలలో ఈరోజు వేడి ఉక్కపోతతో కూడిన వాతావరణ పరిస్థితులు కొనసాగుతాయని ఆ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------

**BIHAR - FIRE**

బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నిన్న రాత్రి జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోగా, పలువురు గాయపడ్డారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ICUలో ఈ మంటలు చెలరేగినట్లు ఆసుపత్రి అధికారులు తెలిపారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, బాధితులను చికిత్స నిమిత్తం ఇతర ఆసుపత్రులకు తరలించినట్లు ముజఫర్‌పూర్ జిల్లా మేజిస్ట్రేట్ సుబ్రత్ కుమార్ సేన్ పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**TRIPTI DP-I 04.06.2026**

**PM - GUJARAT AND DAMAN**

Prime Minister Narendra Modi will visit Gujarat and Daman tomorrow. He will dedicate and lay the foundation stone of multiple development projects worth over 18 thousand 800 crore rupees in Surat across the road, power and industrial sectors. Mr Modi will also inaugurate a 200-bedded ESIC Hospital in Surat, providing modern secondary healthcare across key specialities. The Prime Minister will also inaugurate several important initiatives of the Government of Gujarat, including modern power distribution upgrades, advanced effluent disposal and treatment infrastructure at Dahej Petroleum.

In the evening, Prime Minister Modi will travel to Daman and lay the foundation stone of development projects worth around two thousand 970 crore rupees. These projects span various sectors including healthcare, civil aviation, tourism, infrastructure, connectivity and public welfare. The Prime Minister will also inaugurate and dedicate projects worth around one thousand 340 crore rupees, including the New Terminal Building of NAMO Airport and NAMO Hospital. The new airport terminal will significantly enhance regional air connectivity and facilitate economic growth in the region

**DIPENDRA/1052**

**SHUKLA MP-I 04.06.2026**

**BIHAR - FIRE**

In Bihar, three people lost their lives, and several others sustained injuries after a massive fire broke out at a private hospital, located under the jurisdiction of the Brahampura police station in Muzaffarpur last night. Muzaffarpur District Magistrate Subrat Kumar Sen confirmed the deaths and stated that a number of patients remain in critical condition. They have been shifted to other hospitals for treatment as authorities continue to monitor the situation. According to the hospital administration, the blaze originated in the ICU due to an alleged short circuit.

**IANS/0758**

**SHUKLA MP-I 04.06.2026**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has issued orange alert for heavy rainfall in Keralam and Mahe today., Places over Andaman and Nicobar Islands, Arunachal Pradesh, Assam, Meghalaya, Karnataka, Konkan and Goa, Lakshadweep, Sub-Himalayan West Bengal, Sikkim, Tamil Nadu, Puducherry, and Uttarakhand are also expected to experience rainfall during the day. The Weather department also predicted thunderstorms and hail storm conditions today in parts of East Rajasthan, Himachal Pradesh, Jammu and Kashmir, Ladakh, Madhya Pradesh and Uttarakhand. Delhi, Haryana, Chandigarh, Punjab, Rajasthan, Telangana and Vidarbha are likely to witness thunder squalls today, while a dust storm is expected in parts of West Rajasthan.

Hot and humid weather conditions will persist today over Nagaland, Manipur, Mizoram, Tripura and Odisha.

**PRIYA/0635**

**TRIPTI DP-I**

**04.06.2026**

**PM - VENEZUELA PREZ TALKS**

Prime Minister Narendra Modi is holding talks with acting President of Venezuela Delcy Rodríguez in New Delhi. The discussions will involve the full spectrum of India-Venezuela relations and explore avenues for further

cooperation in areas of energy security, trade and investment, pharmaceuticals, health care, transportation and renewable energy. Ms Rodriguez arrived in New Delhi yesterday on a five day visit to India. She is accompanied by a delegation comprising the Ministers of Foreign Affairs, Economy and Finance, Science and Technology and Transportation.

The External Affairs Ministry said, the Venezuelan delegation will visit several sites connected with energy, pharmaceuticals and auto sectors to gain insights into India's technological and industrial capabilities and to explore opportunities for collaboration. India has been an important partner of Venezuela in the areas of energy and investment. Indian PSUs have made significant investments in Venezuela in the energy sector and they are keen to explore opportunities for further enhancing their presence. The visit is expected to further strengthen bilateral ties and deepen engagement between the two countries across diverse sectors.

**<><>DIPENDRA/1143**

**Amit Shah**

Union Home Minister Amit Shah will chair 73rd Plenary Session OF North Eastern Council in Shillong, Meghalaya today. The Ministry of Development of North-East Region said that the session will discuss and deliberate on progress made by the CM High-Level Task Forces constituted for critical sectors of regional development. During the session, presentations will be made on Tourism, Agriculture and Horticulture, Investment Promotion, Self-Reliance in Milk, Eggs, Fish and Meat, Sports Promotion, Economic Corridor Development, Infrastructure and Connectivity, and Handloom and Handicrafts. The deliberations are expected to facilitate coordinated action among States and stakeholders for achieving shared developmental goals.

**JAISHANKAR-LAO PDR FM**

External Affairs Minister S Jaishankar co-chaired the 10th India-Lao PDR Joint Commission Meeting with Deputy Prime Minister and Minister of Foreign Affairs of the Lao People's Democratic Republic Thongsavan Phomvihane in New Delhi yesterday.

During the meeting, both sides held detailed discussions on various aspects including trade and investment, health, energy, digital, connectivity, development partnership, capacity building and culture. They also spoke about furthering India - ASEAN cooperation as well as

developments in the region.

In his remarks, Dr. Jaishankar said, India and the Lao PDR share close civilisational ties, reflected in their common heritage of Buddhism and the Ramayana. He noted that relations between the two countries go back in history, based on deep cultural and people-to-people linkages.

Dr. Jaishankar said that Prime Minister Narendra Modi visited the Lao PDR in October 2024, during which a number of agreements and MoUs were signed. He added that both sides now have an opportunity to review these agreements and explore a wide-ranging agenda, including political cooperation, economic ties, defence, development partnerships, education, cultural exchanges, and multilateral cooperation.

**(BYTE : JAISHANKAR)**